ప్రళయ దినాన అల్లాహ్ సందర్శనం

మూలం : మహా ప్రవక్త మహితోక్తులు (అల్- లూలు వల్ మర్జాన్) **(Al-Lulu-wal-Marjaan) Vol.1**

115. హజ్రత్ అబూ సయీద్ ఖుదరీ (రజి) కథనం:- "దైవప్రవక్తా! ప్రళయదినాన మేము మా ప్రభువును చూడగలమా?" అని అడిగాము మేము. "ఆకాశం మేఘావృతం కాకుండా నిర్మలంగా ఉన్నప్పుడు సూర్యుడ్ని, చంద్రుడ్ని చూడటంలో మీకేమయినా ఇబ్బంది కలుగుతుందా?" అని ఎదురు ప్రశ్న వేశారు దైవప్రవక్త(స). మేము, కలగదని చెప్పాము. "అదే విధంగా మీరు ప్రళయదినాన మీ ప్రభువును దర్శించుకోవడంలో కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఇబ్బంది ఏదైనా ఉంటే ఈనాడు సూర్యచంద్రుల్ని చూడటంలో ఎంత ఇబ్బంది ఉంటుందో ఆ రోజు అంతే ఇబ్బంది ఉంటుంది" అన్నారు దైవప్రవక్త(స).

ఆ తరువాత ఆయన ఇలా తెలియజేశారు : ప్రళయదినాన ఒక ప్రకటనకర్త వచ్చి, " ఏ వర్గం వారు ఏ శక్తిని ఆరాధిస్తూ ఉండేవారో వారంతా ఆ ఆరాధ్యశక్తి వెనుక నిలబడండి" అని ప్రకటిస్తాడు. అప్పుడు సిలువను పూజించే వారు సిలువ వెనుక, విగ్రహాలను పూజించేవారు విగ్రహాల వెనుక నిలబడతారు. ఇలా మిథ్యాదైవాలను పూజించే వారంతా తమ తమ మిథ్యాదైవాల దగ్గరికెళ్ళి నిల్చుంటారు. చివర్లో సదాచారులైనా, దురాచారులైనా అల్లాహ్‌ను ఆరాధించేవారు మైదానంలో మిగిలిపోతారు. అలాగే గ్రంథప్రజలలో కూడా (ఏకదైవారాధకులైన వారు) కొందరు మిగిలిపోతారు.

ఆ తరువాత మానవుల ముందుకు నరకం తీసుకు రాబడుతుంది. అది వారికి (దూరం నుంచి) ఎండమావిలా కన్పిస్తుంది. ఆ తరువాత (దైవదూతలు) యూదుల్ని నిలదీసి "మీరు ఎవరిని ఆరాధిస్తూ ఉండేవారు?" అని అడుగుతారు. "మేము హజ్రత్ ఉజైర్ (అలైహి)ని దేవుని కుమారుడిగా విశ్వసిస్తూ ఆయన్నే ఆరాధిస్తూ ఉండేవాళ్ళము" అని సమాధానమిస్తారు యూదులు. "మీరు అసత్యం పలికారు. దేవునికి భార్యా పిల్లలే లేరు" అని వారికి చెప్పబడుతుంది. ఆ తరువాత "సరే ఇప్పుడు మీరేం కోరుతున్నారు?" అని ప్రశ్నిస్తారు (దైవదూతలు). దానికి వారు "త్రాగడానికి నీళ్ళివ్వండ"ని అంటారు. "ఇవిగో త్రాగండి" అని సమాధానం వస్తుంది. ఆ వెనువెంటనే వారు నరకంలో పడిపోతారు.

ఆ తరువాత క్రైస్తవుల్ని నిలదీసి "మీరు ఎవరిని ఆరాధిస్తూ ఉండేవారు?" అని ప్రశ్నిస్తారు (దైవదూతలు). "మేము హజ్రత్ మసీహ్ (అలైహి)ను దేవుని కుమారుడిగా విశ్వసిస్తూ ఆయన్నే ఆరాధిస్తూ ఉండేవారము" అని సమాధానమిస్తారు క్రైస్తవులు. "మీరు అసత్యం పలికారు. దేవునికి భార్యాలేదు, పిల్లలూ లేరు" అని చెప్పబడుతుంది. ఆ తరువాత "సరే, ఇప్పుడు మీరేం కోరుతున్నారు?" అని ప్రశ్నిస్తారు (దైవదూతలు). దానికి వారు "మాకు త్రాగడానికి నీళ్ళివ్వండి" అంటారు. "ఇవిగో త్రాగండి" అని సమాధానం వస్తుంది. ఆ వెనువెంటనే వారు నరకంలో పడిపోతారు.

ఆ తరువాత క్రైస్తవుల్ని నిలదీసి "మీరు ఎవరిని ఆరాధిస్తూ ఉండేవారు?" అని ప్రశ్నిస్తారు (దైవదూతలు). "మేము హజ్రత్ మసీహ్ (అలైహి)ను దేవుని కుమారుడిగా విశ్వసిస్తూ ఆయన్నే ఆరాధిస్తూ ఉండేవారము" అని సమాధానమిస్తారు క్రైస్తవులు. "మీరు అసత్యం పలికారు. దేవునికి

భార్యాలేదు, పిల్లలూ లేరు" అని చెప్పబడుతుంది. ఆ తరువాత "సరే, ఇప్పుడు మీరేం కోరు తున్నారు?" అని ప్రశ్నిస్తారు (దైవదూతలు). దానికి వారు "మాకు త్రాగడానికి నీళ్ళివ్వండి" అంటారు. "ఇవిగో త్రాగండి" అని సమాధానం వస్తుంది. ఆ వెనువెంటనే వారు నరకంలో పడిపోతారు.

ఆ తరువాత అల్లాహ్‌ను ఆరాధిస్తూ ఉండేవారు రంగంలో మిగిలిపోతారు. వారిలో సజ్జనులూ ఉన్నారు, దుర్జనులూ ఉన్నారు. (వారి దగ్గరకు దైవదూతలు వచ్చి) "అందరూ వెళ్ళిపోయారు కదా! మిమ్మల్ని ఏ విషయం ఇక్కడ నిలిపి ఉంచింది?" అని అడుగుతారు. దానికి వారు ఇలా అంటారు - మాకు వారి అవసరం ఎంతో ఉన్నప్పటికీ, మేము (సత్యం కోసం ప్రపంచంలోనే) వారి నుండి ఆనాడే వేరయిపోయాము. అదీగాక, ప్రతి వర్గమూ తాను ఆరాధిస్తూ ఉండిన దైవం దగ్గరికి వెళ్ళి నిలబడాలని ఒక ప్రకటన కర్త చేసిన ప్రకటన విన్నాము. అందువల్ల మేము ఇక్కడే ఉండి మా ప్రభువు రాకకోసం ఎదురు చూస్తున్నాము."

అప్పుడు దేవుడు వారు ఇది వరకు చూసిన రూపానికి భిన్నంగా మరో రూపంలో ప్రత్యక్షమయి "నేనే మీ ప్రభువుని" అంటాడు. దానికి వారు "నీవా మా ప్రభువు!" అంటారు (ఆశ్చర్యపోతూ). ఆ రోజు విశ్వప్రభువు ముందు దైవప్రవక్తలు తప్ప ఎవరూ పెదవి విప్పలేరు. (పరిస్థితి చాలా భయానకంగా ఉంటుంది). దేవుడు వారిని తిరిగి ప్రశ్నిస్తూ, "మీరు మీ ప్రభువును గుర్తించడానికి ఆయన తరపున మీ దగ్గర ఏదైనా ఆధారం ఉందా?" అని అడుగుతాడు. "మాకు మోకాలు దర్శనం గుర్తుగా నిర్ణయించబడింది" అని అంటారు వారు. అప్పుడు దేవుడు తన మోకాలును ప్రత్యక్షపరుస్తాడు. దాన్ని చూడగానే విశ్వాసులంతా ఒక్కసారిగా సాష్టాంగ ప్రణామం చేస్తారు.

అయితే వారిలో పేరు ప్రతిష్ఠల కోసం దేవుడ్ని ప్రార్థిస్తూ ఆయన ముందు సాష్టాంగ ప్రణామం చేస్తూ ఉండేవారు మాత్రం ఆ రోజు సాష్టాంగ ప్రణామం చేయకుండా నిలబడి ఉంటారు. వారు సాష్టాంగ ప్రణామం చేయడానికి ప్రయత్నిస్తారు కాని, వారి నడుములు బల్లపరుపులా బిగుసుకుపోయి ఏ మాత్రం వంగవు. ఆ తరువాత నరకం మీద ఒక వారధి నిర్మించబడుతుంది.

ప్రవక్త అనుచరులు (రజి) వారధి ప్రస్తావన వినగానే "దైవ ప్రవక్తా! ఈ వారధి సంగతేమిటి?" అని అడిగారు. దైవప్రవక్త(స) తిరిగి ఇలా చెప్పడం ప్రారంభించారు -

అదొక (భయంకరమైన) జారుడు చోటు. దాని మీద నుంటి దాటిపోయే వారు (కొందరు) జారిపడతారు, (మరికొందరు) నిలదొక్కుకుంటారు. దాటే వారిని లాగి పడేయడానికి దాని మీద మొనదేలిన కొండీలు వంటి పెద్ద పెద్ద ముండ్లు లేచి ఉంటాయి. ఇవి నజద్ ప్రాంతంలో ఉండే సాదాన్ చెట్ల ముండ్లులా చాలా పొడవుగా, లావుగా ఉంటాయి. విశ్వాసులు (వారి వారి కర్మలను బట్టి) ఆ వారధి మీద నుంచి రెప్పపాటులో మెరుపు వేగంతో, తుఫాను వేగంతో వేగంగా పరుగెత్తే గుర్రాల్లా, (ఇతర) వాహనాల్లా దాటిపోతారు. అలా దాటే వారిలో కొందరు ఎలాంటి ప్రమాదం లేకుండా క్షేమంగా బయటపడతారు; మరికొందరు తీవ్రంగా గాయపడి (రక్తసిక్తమయి) నరకాగ్నిలో పడిపోతారు. అందరికంటే చివర్లో ఉండేవారు పడుతూ లేస్తూ పడతారు.

ఆ రోజు విశ్వాసులు తాము బయట పడినప్పటికీ, నరకంలో పడిపోయిన తమ సోదర విశ్వాసుల్ని కాపాడేందుకు దేవుడ్ని పరిపరి విధాలా ప్రార్థిస్తారు. ఈ రోజు మీరు స్పష్టంగా తేలిన ఒక హక్కు గురించి నన్ను ఎంత గట్టిగా అడుగుతారో, ఆ రోజు వారు తమ సోదరుల్ని కాపాడుకోవడానికి అంతకంటే గట్టిగా దేవుడ్ని అడుగుతారు. వారు దైవసన్నిధిలో తమ కోరికను వెలిబుచ్చుతూ "ప్రభూ! మా ఈ సోదరులు మాతో పాటు నమాజు చేస్తుండేవారు; ఉపవాసాలు పాటిస్తూ ఉండేవారు; ఇతర సత్కార్యాలు కూడా చేస్తూ ఉండేవారు. అలాంటి వీరు నరకంలో ఎలా పడ్డారో మాకు అర్థం కావడం లేదు. (ప్రభూ!) వీరిని క్షమించు" అని ప్రార్థిస్తారు.

దేవుడు వారి మొర ఆలకించి "సరే వెళ్ళండి. హృదయంలో ఒక్క దీనారు విలువంత విశ్వాసం ఉన్న వారిని సయితం నరకాగ్ని నుండి బయటకు తీసుకోండి" అని అంటాడు. అప్పుడు వారు నరకంలో ఉన్న తమ సోదర విశ్వాసుల దగ్గరకు వెళ్తారు. అప్పుడు వారిలో కొందరు పాదాల వరకు, మరికొందరు మోకాళ్ళ వరకు అగ్నిలో చిక్కుకొని ఉంటారు. అయితే అగ్ని వారి ముఖాలను మాడ్చి వికృతంగా చేయకుండా దేవుడు దాన్ని నిషేధిస్తాడు. దాంతో ఈ విశ్వాసులు తాము గుర్తించిన వారందర్నీ నరకం నుండి బయటికి తీస్తారు.

ఆ తరువాత దేవుని సన్నిధికి వచ్చి మళ్ళీ విన్నవించుకుంటారు. అప్పుడు దేవుడు "సరే వెళ్ళండి. హృదయంలో అర్ధ దీనారంత విలువగల విశ్వాసమున్న వారిని కూడా నరకం నుండి తీసేసుకోండి" అని అంటాడు. వారు నరకానికి వెళ్ళి తాము గుర్తించగలిగిన వారందర్నీ నరకం నుండి వెలుపలకు తీస్తారు. అలా తీసిన తరువాత దేవుని సన్నిధికి వచ్చి మళ్ళీ విన్నవించుకుంటారు. "సరే వెళ్ళండి. హృదయంలో అణుమాత్రం విశ్వాసం (ఈమాన్) ఉన్న వారిని కూడా నరకం నుండి తీసేసుకోండి" అని అంటాడు దేవుడు. వారు మూడవసారి వెళ్ళి తాము గుర్తించగలిగిన వారందర్నీ నరకం నుండి తీసి రక్షిస్తారు.

హజ్రత్ అబూ సయీద్ (రజి) ఈ సందర్భంగా మాట్లాడుతూ "నా మాటల మీద మీకు నమ్మకం లేకపోతే దేవుడు ఎవరికీ అణుమాత్రం అన్యాయం కూడా చేయడు. ఎవరైనా ఒక పుణ్యకార్యం చేస్తే దేవుడు దానికి రెట్టింపు పుణ్యఫలం ప్రసాదిస్తాడు (4:40) అనే ఖుర్ఆన్ సూక్తి చదువుకోండి" అని అన్నారు.

ఈ విధంగా (నరకంలోని ముస్లింలను రక్షించడానికి) దైవప్రవక్తలు, దైవదూతలు, విశ్వాసులు అంతా సిఫారసు చేసిన తరువాత చివర్లో దేవుడు ముందుకు వచ్చి "ఇక నా సిఫారసు మిగిలి ఉంది" అని అంటాడు. ఆ తరువాత ఆయన నరకం నుండి ఓ గుప్పెడు మందిని బయటికి తీస్తాడు. వారు అప్పటికే బాగా కాలిపోయి బొగ్గుగా మారిపోతారు. (దైవదూతలు) వారిని తీసి స్వర్గం అంచున ఉండే ఒక సెలయేరులో పడవేస్తారు. అందులోని నీటిని 'జీవజలం' అంటారు. ఆ సెలయేరులో పడగానే, నదిఒడ్డు మీద విత్తనాలు మొలకెత్తి సస్యశ్యామలమైనట్లు వారు నూతనశక్తి సౌందర్యాలతో నవనవలాడుతూ లేస్తారు.

మీరు అనేకసార్లు చెట్ల ప్రక్కనో, రాళ్ళ ప్రక్కనో విత్తనాలు మొలకెత్తడాన్ని చూసే ఉంటారు. అలా మొలకెత్తే మొక్కల్లో ఎండ తగిలే మొక్కలు పచ్చగా ఉంటాయి. ఎండ తగలకుండా నీడ పడే మొక్కలు పాలిపోతాయి. వారు సెలయేరు నుండి ముత్యాల్లా మెరిసిపోతూ బయటికి వస్తారు. కాకపోతే వారి మెడల మీద ఒక మచ్చ ఉండిపోతుంది. ఆ తరువాత వారు స్వర్గంలో ప్రవేశిస్తారు. అప్పుడు స్వర్గవాసులు వారిని చూసి, "వీరు ఎలాంటి పుణ్యకార్యాలు చేయకపోయినా దేవుడు వీరికి (నరకం నుండి) విముక్తి కలిగించాడు" అని అంటారు. దేవుడు అలా స్వర్గంలో ప్రవేశించిన వారిని ఉద్దేశించి "మీరిక్కడ చూస్తున్న (స్వర్గసంప)దంతా మీదే; అంతేకాదు ఇంకా అంత (సంపద) కూడా అదనంగా మీకు లభిస్తుంది" అని అంటాడు.

[సహీహ్ బుఖారీ : 97వ ప్రకరణం - తౌహీద్, 24వ అధ్యాయం - ఖొలిల్లాహ....ఉజూహుయ్యౌమయిజిన్నాసిరా....]

http://TeluguIslam.net

